ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -72 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 1 జులై 2026

# వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

### మనం అభివృద్ధి చెందడమే కాదు.. -వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి

### గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**విశాఖపట్నం,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో దేశ యువతదే కీలక పాత్ర అని... విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే మన గిరిజన సంస్కృతి, వారసత్వానికి పునరుజ్జీవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం నాడు విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మిగతాది 2లో...




# మారుమూల ప్రాంతాల్లోనూ నెట్‌వర్క్‌పై కనెక్టివిటీ చర్యలు



**ఏపీలో కనెక్టివిటీ కష్టాలకు చెక్.. సర్వీస్ ప్రొవైడర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

**ఏపీలో సమాచార నెట్‌వర్క్‌పై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

**రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 2310 సెల్ టవర్ల ఏర్పాటుకు ప్రణాళిక**

**మొబైల్ వినియోగదారుల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచాలని సూచన**

**కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా పూర్తి మొబైల్ కవరేజీకి నిర్ణయం**

**అమరావతి జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆంధ్రప్రదేశ్‌లో సమాచార, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసి, మారుమూల గ్రామాలకు సైతం కనెక్టివిటీ అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సమాచార నెట్‌వర్క్ విషయంలో ఏపీని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రంలోని కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌పై ఆయన ఉన్నతాధికారులు, వివిధ సర్వీస్ ప్రొవైడర్లతో అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగతాది 2లో...

# జీతభత్యాల వివరాలు అందించండి..

**కేంద్ర శాఖలకు 8వ పే కమిషన్ డెడ్‌లైన్**

**8వ వేతన సంఘం ప్రక్రియలో కీలక ముందడుగు**

**ఉద్యోగుల జీతభత్యాల వ్యయ వివరాలను కోరిన కమిషన్**

**జూన్ 30 లోగా ఆన్‌లైన్‌లోనే డేటా సమర్పించాలని ఆదేశం**

**గత మూడేళ్ల ఆర్థిక సంవత్సరాల పూర్తి వివరాలు తప్పనిసరి**

**సిఫార్సుల రూపకల్పనలో ఈ సమాచారం అత్యంత కీలకం**

**ముంబయిజూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి 8వ వేతన సంఘంతన కార్యకలాపాలను కీలక దశకు చేర్చింది. ఉద్యోగుల జీతాలు, అలవెన్సులపై సిఫార్సులు చేసేందుకు ముందుగా.. ప్రభుత్వం ప్రస్తుతం ఎంత ఖర్చు చేస్తోందో స్పష్టమైన అంచనాకు రావాలని కమిషన్ భావిస్తోంది. ఇందులో భాగంగా అన్నిమిగతాది 2లో...



# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

### తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ

### రెండు ఆడపులులను ఇచ్చేందుకు సిఎం అంగీకారం



**ముంబయి,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకుమిగతాది 2లో...

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

**భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి..**

**స్తంభించిన స్లాట్ బుకింగ్, చలాన్, ఈ-కేవైసీ సేవలు**

**కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు**

**మూడు నెలల్లో ఇది నాలుగోసారి**

**సర్వర్ల పునరుద్ధరణకు సాంకేతిక బృందం కసరత్తు**

**హైదరాబాద్,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
తెలంగాణ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు స్తంభించిపోయాయి. సాంకేతిక లోపాలతో ప్రధాన సర్వర్లు గతమిగతాది 2లో...




# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

### సమగ్ర డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

**హైదరాబాద్,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాద పూర్వకంగా కలిసారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యలో తీసుకువస్తున్న సంస్కరణలను మిట్టల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2లో...



# పదవి శాశ్వతం కాదు

### శిల్పకళావేదిక రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఎన్టీఆర్, ఇందిర లాంటి వారే ఓడారు**

**పదవి శాశ్వతం అని నేను కూడా భావించడం లేదు**

**ఇచ్చిన హామీ మేరకు మంచి పనులు చేయడమే నా లక్ష్యం**

**రాష్ట్రాన్ని అప్పుల బారి నుంచి గాడిన పెడుతున్నాం**

**రైతులను రుణమాఫీ, రైతు భరోసాతో ఆదుకుంటున్నాం**

**బకాసురుడు కెసిఆర్ చేసిన అప్పులు తీర్చలేక చస్తున్నాం**

**కెసిఆర్ హయంలో జీతాలు కూడా సక్కగ ఇవ్వలేదు**

**కన్నకూతరు ఫోన్లు క ఊడా ట్యాప్ చేసిన ఘనుడు**

**మళ్ళీ వస్తే ఫోన్ ట్యాపింగ్ తప్ప మరేమీ ఉండదు**

**రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే ఛాన్స్ లేదు**




**హైదరాబాద్,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
పదవి ఎవరికీ శాశ్వతం కాదని, కేవలం ఇచ్చిన మాటే శాశ్వతంగా ఉంటుందని.. నాడు ఇందిరమ్మ, ఎన్టీఆర్ లాంటి మహానాయకులే ఓడిపోయారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నాకు కూడా అంతేనని, పదవి శాశ్వతంగా ఉంటుందని నేను కూడా భావించడం లేదన్నారు. అయితే ఉన్నన్ని నాళ్లు మంచి పనులు చేసి, మంచివాడనిపించుకోవడమే ముఖ్యమని అన్నారు. నేను అబద్దాలు చెప్పను,మిగతాది 2లో...

# పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ

### ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ కె. వెంకటకృష్ణ పదవీ విరమణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతిజూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
‘పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం పిటీషన్లు తీసుకొని వాటిని పైకి నెట్టేసే వ్యవస్థలా కాకుండా... ప్రజల కష్టాలు తీర్చే పవర్‌హౌస్ లా మారాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళికలు, విజన్ లేకపోవడం వల్లే గ్రామ పంచాయతీలు తమ పూర్తి సామర్థ్యాన్ని కోల్పోయి నిర్వీర్యమయ్యాయని, స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడం, గ్రామ సభలను నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ స్వపరిపాలన వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను సరిదిద్ది, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మళ్లీ పూర్వవైభవానికి తీసుకురావడానికి గట్టి పట్టుదలతో పని చేస్తుందని స్పష్టం చేశారు. మిగతాది 2లో...



# పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ



గడిచిన రెండేళ్ల కాలంలో రూ.4200 కోట్ల నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకు బదిలీ చేశామని తెలిపారు. మంగళవారం రాత్రి ప్రభుత్వ అదనపు కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి గారి ఒ.ఎస్.డి. శ్రీ కఠారి వెంకటకృష్ణ గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "పాలనాపరంగా నాకు పెద్దగా అనుభవం లేకపోయినా, 2 లక్షల మంది ఉద్యోగులతో కూడిన పంచాయతీరాజ్ వ్యవస్థను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి శ్రీ వెంకట కృష్ణ గారే కారణం. ఆయన దగ్గర ఒక విద్యార్థిలా మారి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయనపై చిన్నపాటి మరక కూడా లేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తి రిటైర్ అయిపోతున్నారని తెలియగానే భుజం కొట్టేసినట్లు అనిపించింది. అందుకే ఆయన సేవలు మరో మూడేళ్లు కొనసాగేలా చర్యలు తీసుకున్నాం. లిఇటువంటి అధికారుల వల్లే వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుందిచిన్న సమస్యల కోసం కూడా ప్రజలు సీఎం, డిప్యూటీ సీఎంల దాకా రావాల్సి రావడం మన క్షేత్రస్థాయి పాలన వైఫల్యానికి నిదర్శనం. నెల్లూరు జిల్లా గజ్జలవారిపల్లి గ్రామంలో రోడ్డు లేక బురదలో ఇబ్బంది పడుతున్నామని చిన్నారులు సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి తెచ్చారు. ఆ సమస్య తెలిసిన వెంటనే రోడ్డు నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశాం. అయితే దీనిని నేను ఒక విజయంగా భావించడం లేదు. అంత చిన్న సమస్య కూడా స్థానికంగా పరిష్కారం కాకపోవడం మన ఫెయిల్యూర్ గా భావిస్తున్నాను. అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకుని, స్థానిక సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించేలా మెకానిజంను బలోపేతం చేయాల'న్నారు.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య



సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# జీతభత్యాల వివరాలు అందించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆన్‌లైన్ డేటా పోర్టల్‌లో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ సమాచారాన్ని అప్‌లోడ్ చేయడానికి జూన్ 30 తుది గడువుగా నిర్ణయించినట్లు 8వ పే కమిషన్ అప్‌డేట్స్‌ను పంచుకునే ఒక పోర్టల్ పేర్కొంది. ఈ ప్రక్రియలో వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, భారీ ఆర్థిక డేటా ఇమిడి ఉన్నందున, అన్ని సంస్థలు గడువులోగా ఈ పని పూర్తి చేస్తాయా? లేదా? కమిషన్ మరింత సమయం ఇస్తుందా అనేది వేచి

సమాచారమంతా తప్పనిసరిగా తమ అధికారిక ఆన్‌లైన్ డేటా పోర్టల్ ద్వారానే సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఆఫ్‌లైన్ పద్ధతిలో ఎలాంటి వివరాలను స్వీకరించబోమని స్పష్టం చేసింది. అంటే.. మంత్రిత్వ శాఖలు భౌతిక ఫైళ్లు, ఎక్సెల్ షీట్లు, ప్రింటెడ్ డాక్యుమెంట్లు లేదా ఈ-మెయిల్ ద్వారా సమాచారాన్ని పంపడానికి వీల్లేదు. కేవలం ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన డేటాను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. సిఫార్సుల రూపకల్పన కోసం ఒకే డిజిటల్ డేటాబేస్‌ను రూపొందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

నివేదికల ప్రకారం.. గత మూడు పూర్తి ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వ్యయ వివరాలను అందించాలని కమిషన్ కోరింది. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో ఉద్యోగుల జీతభత్యాలపై అయిన ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. పే మ్యాట్రిక్స్ లెవల్ 1 నుంచి లెవల్ 18 వరకు అన్ని స్థాయిలలో జీతాలు, వివిధ రకాల అలవెన్సులపై ఎంత ఖర్చు చేశారో విడివిడిగా చూపించాలి.

కేవలం మూల వేతనం ( మాత్రమే కాకుండా ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి వ్యయ వివరాలను కమిషన్ కోరింది. ఇందులో బేసిక్ పే, మిలిటరీ సర్వీస్ పే, కరవు భత్యం (డీఏ), ఇంటి అద్దె భత్యం (హెచ్‌ఆర్‌ఏ), రవాణా భత్యం (టీపీటీఏ), రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్, రైల్వే ఉద్యోగులకు రన్నింగ్ స్టాఫ్ అలవెన్సులు, నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్ (ఎన్‌పీఏ) వంటి అన్ని వివరాలు ఉండాలి. వీటికి తోడు ఉద్యోగులకు చెల్లించే ఇతర అలవెన్సుల వివరాలను కూడా పొందుపరచాలి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో అలవెన్సులపై అయిన మొత్తం ఖర్చును కూడా నివేదించాల్సి ఉంటుంది.

వేతన సంఘం తన సిఫార్సుల రూపకల్పనకు ముందు చేపట్టే అతి ముఖ్యమైన చర్యలలో ఈ డేటా సేకరణ ఒకటి. ప్రస్తుతం వివిధ పే లెవల్స్‌లో జీతభత్యాలపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో అధ్యయనం చేయడం ద్వారా, భవిష్యత్తులో చేసే సవరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక ప్రభావాన్ని కమిషన్ కచ్చితంగా అంచనా వేయగలదు. సవరించిన పే స్కేల్స్, అలవెన్సులు, ప్రభుత్వ మొత్తం వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై పటిష్టమైన సిఫార్సులు చేయడానికి ఈ సమాచారం దోహదపడుతుంది. ఈ డేటా సేకరణ పూర్తయ్యాక, కమిషన్ గణాంకాలను విశ్లేషించి, నివేదిక రూపకల్పనలో తదుపరి దశకు వెళ్లే అవకాశం ఉంది.

# ఢిల్లీ కాంగ్రెస్ కు ఏటీఎంగా తెలంగాణ



కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి ఢిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తి గా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీ లుగా మారుస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తున్నాం.. చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. తెలంగాణలో మరింత పెద్ద సమగ్ర డేటా సెంటర్ మరియు ఎఐ మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ , ఎఐకార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారతీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామని సునీల్ మిట్టల్ తెలిపారు. ఎయిర్ టెల్ కు రెండో హెడ్ క్వార్టర్ లా హైదరాబాద్ ను చూస్తున్నామని మిట్టల్ అన్నారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచడంపైన ఆసక్తి చూపించిన సునీల్ మిట్టల్.

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కళ్యాణ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల

సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

---------------

# తెలంగాణలో సర్వర్లు డౌన్!

(మొదటి పేజీ తరువాయి)

రెండు రోజులుగా పనిచేయడంలేదని తెలుస్తోంది. భూములు, ఇళ్లు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వర్లు పనిచేయకపోవడంతో కొత్త స్లాట్ బుకింగ్‌లు, చలాన్ చెల్లింపులు, ఈ-కేవైసీ వంటి ఆన్‌లైన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగానే ముహూర్తాలు చూసుకుని స్లాట్‌లు బుక్ చేసుకున్న క్రయ, విక్రయదారులు సాక్షులతో కలిసి కార్యాలయాలకు చేరుకున్నా, గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత మూడు నెలల్లో సాంకేతిక సమస్యల కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. తరచూ ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే విషయంపై క్షేత్రస్థాయి అధికారులకు కూడా సమాచారం లేదు. వారు ప్రజలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. దీంతో కార్యాలయాల వద్ద గందరగోళం నెలకొంది. సాఫ్ట్‌వేర్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి సర్వర్లను పునరుద్ధరించేందుకు రాష్ట్ర స్థాయి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని ఉన్నతాధికారులు తెలిపారు. సేవలు ఎప్పటికి పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తారనే విషయంపై మాత్రం ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మారుమూల ప్రాంతాల్లోనూ నెట్‌వర్క్‌పై కనెక్టివిటీ చర్యలు

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మొబైల్ కవరేజి విషయంలో సర్వీస్ ప్రొవైడర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, భౌగోళికంగా కవరేజి లేని మారుమూల ప్రాంతాల్లోనూ సెల్ టవర్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30,694 సెల్ టవర్లు ఉండగా, అదనంగా మరో 2310 టవర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అవసరమైన టవర్ల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి సర్వీస్ ప్రొవైడర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వీలైతే వంద రోజుల వ్యవధిలో ఈ టవర్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

కేవలం నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ వినియోగదారుల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించేందుకు కూడా సర్వీస్ ప్రొవైడర్లు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వాట్సప్ గవర్నెన్స్ 'మనమిత్ర', సంజీవని వంటి సేవలను ప్రజలు సమర్థంగా వినియోగించుకోవడానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు డిజిటల్ అక్షరాస్యులైతే, మొబైల్ ఫోన్ ద్వారానే మరిన్ని ప్రభుత్వ సేవలను సులభంగా పొందగలరని వివరించారు. త్వరలో ఏఐ ఆగ్రానమిస్ట్, ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్ వంటి వినూత్న సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

కుప్పం నియోజకవర్గంలో పైలట్ ప్రాతిపదికన అన్ని ప్రాంతాలకూ పూర్తి మొబైల్ కవరేజీ అందిస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతిలో ఎక్కడా తవ్వకాలు జరపకుండా, ప్రతి ఇంటికీ ఫైబర్ ద్వారానే సమాచార నెట్‌వర్క్ అందించే ప్రణాళికను వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,69,638 కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌తో పాటు 28.67 లక్షల బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీ, కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, టెలికమ్యూనికేషన్స్ విభాగం అధికారులు, బీఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్-ఐడియా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

# పదవి శాశ్వతం కాదు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పింది చేసి తీరుతా. ప్రజలకు నచ్చకపోయినా ఉన్నది ఉన్నట్లే చెప్తాను అని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ప్రజలది, రైతులది, ఆడబిడ్డలది అని భరోసా ఇచ్చారు. కేసీఆర్ లాంటి తప్పుడు పనులు తాను ఎప్పటికీ చేయనని చెప్తూ.. ఆ పశుపతిని (కేసీఆర్‌ను) నీ ఫార్మ్‌హౌస్‌లోనే బంధించాను, ఇక బయటకు రానిచ్చే ప్రసక్తే లేదు' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. శిల్పకళావేదిక వేదికగా జరిగిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకుల తీరును ఎండగడుతూ పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బకాసురుడిని తీసుకెళ్లి ఫార్మ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన అన్నీ మీకే చేశాడని, మళ్లీ అధికారంలోకి రావాలని అంటున్నాడు. అసలు మనకేం చేశాడు? మళ్లీ ఎందుకు వస్తాడు అని సీఎం ప్రశ్నించారు. గత పదేళ్లలో అగ్రికల్చర్, హార్టికల్చర్‌లను పూర్తిగా పక్కనపెట్టేసి, రాష్ట్రంలో 'డ్రింకింగ్ కల్చర్' తీసుకువచ్చారని మండిపడ్డారు. బకాసు9రుడు చేసిన అప్పులను మేము తీరుస్తున్నామని అన్నారు. మళ్లోసారి కేసీఆర్ వస్తే భార్యాభర్తల మాటలను వినడం తప్ప చేసేదేమీ లేదన్నారు. కన్న బిడ్డ కవిత, అల్లుడు మాట్లాడుకున్న మాటలు విన్నారని ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ఘాటు విమర్శలు చేశారు.

30 నెలల్లో రైతు సంక్షేమం కోసం అనేక పనులు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 19 మంది ముఖ్యమంత్రులు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లు అప్పు చేశారని, 2014 నాడు రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రానికి రూ.69 వేల కోట్లే అప్పు ఉందని సీఎం గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8 లక్షల 11 వేల కోట్ల అప్పు అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం కల్వకుంట్ల కుటుంబం ఏడు లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని సీఎం చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన టైంలో మిగులు బడ్జెట్ ఉండేదని, రాష్ట్రం కోలుకోకుండా కేసీఆర్ అప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అప్పులు కాదు.. అందిన కాడ చేబదులు కేసీఆర్ తీసుకొచ్చారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ఉద్యోగులకు జీతాలు వాయిదాల్లో

ఇచ్చారని బీఆర్ఎస్ పాలనను సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ధనిక రాష్ట్రంలో జీతాలు ఇవ్వలేని స్థితికి కేసీఆర్ తీసుకెళ్లారని సీఎం రేవంత్ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సర్పంచులకు బకాయిలను కేసీఆర్ ఇవ్వలేదని, కేసీఆర్ సర్కార్ వల్లే మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం ఆరోపించారు. బకాయిలు బకాసురుడు పెడితే.. కట్టే పాపం తనపై పడిందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. స్కూల్లోని పిల్లలకు మిడ్ డే మీల్స్ పెట్టేవాళ్లకు బకాయిలు పెట్టారని.. బీఆర్ఎస్ సర్కార్ అప్పులే కాదు.. తప్పులు కూడా చేసిందని సీఎం విమర్శించారు. దేశంలో ఎక్కడికి పోయినా ఇజ్జత్ పోయేలా కేసీఆర్ చేశారని, చంద్రశేఖర్ దెబ్బకు రాష్ట్రంలోని ప్రజలంతా బికారులయ్యామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తవ్వుతున్న కొద్దీ.. గుట్టల కొద్దీ అప్పులు బయటపడ్డాయని.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇదే వేదికపై నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై కూడా రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. దేశంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోదీ, ఆ ఉద్యోగాలు ఎవరికిచ్చారని నిలదీశారు. ఇక్కడ ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయని, వారు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు. 'అక్కడ పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ కాబట్టి మీ పప్పులు ఉడికాయి. బెంగాల్‌లో గెలవడానికి మీకు 15 ఏళ్లు పట్టింది. కానీ ఇక్కడికి మీరా వచ్చేది? ఇక్కడ మావాళ్లు ఉన్నారు, దంచి కొడతారు' అంటూ తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని హెచ్చరించారు.

బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. 'దిగిపోవడానికి ఇది నీ అయ్యా జాగీరా? మేము మీకేం బానిసలం కాదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు రైతులను వరి వేసుకుంటే ఉరే అన్న కేసీఆర్, ఆయన మాత్రం ఫార్మ్‌హౌస్‌లో వడ్లు పండించి ఏకంగా 4200 క్వింటాళ్లు అమ్ముకున్నాడని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలినా.. ఇవాళ వరిసాగులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. బోరు కింద పంటలు పండినా కాళేశ్వరం మహిమ అంటూ ప్రజలను మోసం చేశారని చెప్పారు. కేసీఆర్ ఒక్కసారైనా రైతు రుణమాఫీని పూర్తి చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇచ్చారా? ప్రజలకు ఏం చేశారని కేసీఆర్ మళ్లీ రావాలని అనుకుంటారు? పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? ఊరూరికి బెల్ట్ షాప్ తెచ్చి తాగుడు కల్చర్ నేర్పించారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే చేసేదేమీ ఉండదు. వరి వేస్తే ఉరే అని బెదిరించి రైతుల పంటను కొనలేదు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ అన్నారు.. వేశారా?ఏటా 2 కోట్ల

## మద్దూరులో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సందర్శించిన మొబైల్ టీం డాక్టర్ ఎం.మహమ్మద్ బేగ్, హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున.

**మద్దూరు గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తున్న సిహెచ్ఓ-కే.రేణుకాదేవి.**



**పాములపాడు జూన్-30 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో సిహెచ్ఓ కే.రేణుకాదేవి ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు బి.జ్యోతి, బి.విజయలక్ష్మి లతో కలిసి ఇంటింటికి వెళ్లి సర్వే చేసి, పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ కే.రేణుకాదేవి మాట్లాడుతూ నిన్న గ్రామపంచాయతీ పరిధిలోని, మద్దూరు, కృష్ణానగర్, పెంచికలపల్లి గ్రామాలలోని, పాఠశాలల దగ్గర పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేసి 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈరోజు మొబైల్ టీం డాక్టర్ ఎం. మహమ్మద్ బేగ్, హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున లు విజిట్ చేయడం జరిగింది. రేపు ఈ మూడు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి సర్వే చేసి, పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలు ఎవరైనా ఉంటే వారికి, డ్రాప్స్ వేయడం జరిగిందని అన్నారు. అందరు సహకారంతో ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు.

## పాములపాడు రాయలసీమ బ్యాంకు డైరెక్టర్ బుక్క వెంకటస్వామి మృతికి సంతాపం తెలిపిన నాయకులు



**పాములపాడు జూన్ 30 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, మిట్టకందాల మజారా బుద్దానగర్ గ్రామంలో బుక్క వెంకటస్వామి(72) ఉదయం మృతి చెందారు. ఇతని సేవలు 44 సంవత్సరాల నుండి టీడీపీ పార్టీ కి అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు నుండి గ్రామీణ సేవలు చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానంద రెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లు కుమారుడు లింగన్న కి ఫోన్ చేసి పరామర్శించారు. అలాగె పాములపాడు ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం చైర్మన్ రాయపాటి గోవింద్, సొసైటీ బ్యాంకు సీఈవో ఎస్.లక్ష్మణ్ నాయక్, మాండ్ర సేవాదళ్ అధ్యక్షులు భావన రాము, తదితర నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.

## లోకనాథ్ ని పరామర్శించిన వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వై.నైరుతి రెడ్డి





**గుంతకల్లు ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ జూన్ 30** గుంతకల్లు మండలం చింతలంపల్లి గ్రామం వైస్సార్సీపీ అధ్యక్షులు గొరవ లోకనాథ్ గారు ప్రమాద్దుశత్తు ట్రాక్టర్ లో నుంచి కిందపడి చేయికి గాయం అయి లైఫ్ లైన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వై.నైరుతి రెడ్డి గారు లైఫ్ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించటం జరిగింది.

వారితో పాటు మాజీ సర్పంచ్ బొజ్జన్న,పట్టణ అధ్యక్షులు ఎండీర్ ఖలీల్, రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసీత్,యూత్ వింగ్ జిల్లా కార్యదర్శి బికే .శివ,పట్టణ కార్యదర్శి లింగ,జయరామ్మప్ప, కదిరిప్ప, నల్లయ్య,మల్లికార్జున,బ్రాహ్మయ్య, వన్నూరుస్వామి,బండయ్య, చక్రవర్తి ,పెద్ద మల్లేష్,విజయ్, కుమార్ స్వామి,గొరవ మహేష్ తదితరులు ఉన్నారు.

## డోర్ టు డోర్ ఎనిమరేషన్ ఫారాలు అందజేసిన 12వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ జి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్





**గుంతకల్ ప్రతినిధి జూన్ 30 రిపబ్లిక్ న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ తెలు12వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ శ్రీ జి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలోగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్న గారి సూచనలతో ఎస్ ఐ ర్ ఓటర్ వెరిఫికేషన్ లో భాగంగా డోర్ టూ డోర్ ఎన్యూమరేషన్ ఫారలు ప్రజల దగ్గర నుండి బిఎల్ఓ అధికారులు నవనీత గారు రమేష్ రెడ్డమ్మ తో కలిసి అప్లికేషన్ ఫారం లనుఇస్తూ ఒక్క పక్క నింపినఎన్యూమరేషన్ పారాలను వెనుకకు తీసుకోవడం జరిగినది 12వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ జి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో 111.112.113 బూత్ ల బియల్ ఓ, బి ఐ ఓ లతోకలసి అప్లికేషన్ ఫారాలను 12వ వార్డు నందు కథలవీధి నందు ఇంటి ఇంటికి వెళ్లి తీసుకోవడం జరిగింది కార్యక్రమంలో 12వ వార్డు సచివాలయ సిబ్బంది మరియు 12వ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తీరువిధుల నారాయణస్వామిగారు మరియు బూత్ ఇన్చార్జిలు జి మోహన్ యాదవ్ యమ్ రుద్రముణి అంజి అమర్నాథ్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## సుంకన్న వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ





**దేవనకొండ జూన్ 30( ప్రజా రిపబ్లిక్ న్యూస్): -** కర్నూలు జిల్లా తుగ్గలి గ్రామంలో తుగ్గలి నాగేంద్ర తండ్రి స్వర్గీయ సుంకన్న గారి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేసి సుంకన్న గారికి ఘన నివాళులర్పించారు.

కార్యక్రమంలో తుగ్గలి నాగేంద్ర, వరలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మహిళలకు స్వయంగా చీరలను అందజేసి ఆశీస్సులు అందించారు.సుంకన్న గారి సేవా తత్వం, ప్రజల పట్ల ఉన్న ఆప్యాయతను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఆయన చూపిన సేవా మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు.సమాజంలో పేద, బలహీన వర్గాలకు అండగా నిలవడం గొప్ప సేవ అని పేర్కొన్నారు.సేవా కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

మహిళల సంక్షేమానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.సమాజ సేవతోనే మహనీయుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలబెట్టవచ్చని అన్నారు.వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

లబ్ధిదారులైన మహిళలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, అభిమానులు కూడా విశేషంగా హాజరయ్యారు.సుంకన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.గ్రామంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.సామాజిక సేవలో యువత ముందుండాలని పిలుపు నిచ్చారు.గ్రామ ఐక్యతకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమం ఆత్మీయ, స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.చివరగా నిర్వాహకులు హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా మిలీనియం బాప్టిస్ట్ చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలు

**వేడుకలకు హాజరైన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి - సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రజాప్రతినిధులు, మత పెద్దలు**









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)** కర్నూలు నగరంలోని ఉద్యోగ్‌నగర్‌లో ఉన్న మిలీనియం బాప్టిస్ట్ చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.మిలీనియం బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాస్టర్ కేజే విజయ్ కుమార్ నాయకత్వంలో నిరుపేదలకు అందిస్తున్న సేవలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా మిలీనియం బాప్టిస్ట్ చర్చి ప్రతినిధులు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిల్వర్ జూబ్లీ సందర్భంగా రూపొందించిన సావనీర్ పుస్తకాన్ని ఆర్‌సీఎం బిషప్ జొహన్నేష్ గోరంట్ల ఆవిష్కరించారు.

ఈ వేడుకల్లో ప్రొ. రెవ. డా. కొడాలి విజయ్, రెవ. డా. బొంతా సామ్యేల్ సజన్ కుమార్, రెవ. డా. ఎం. జనార్ధన్, రెవ. డా. సి.హెచ్. యేసుబాబు, రెవ. డా. ఎం. యెషయా, రెవ. డా. జె. లూకా ప్రకాశ్ రావు, పాస్టర్ హనోక్‌తో పాటు సంఘ కమిటీ సభ్యులు అన్నెపోగు చంద్రశేఖర్, జె. పౌలు, గిలిగిత్త విజయ్ కుమార్ కె. దేవానంద రాజు, పి. కమలాకర్, ఎన్.సి. వెంకటస్వామి, వి. సుధీర్ బాబు, జి. సుంకన్న, ఎ. విజయ్ కుమార్, కె. ఆనందరావు, జి. అభిలాష్, పి. ప్రసాద్, డి. ప్రశాంత్, ఎం. రాజేష్, సిల్వర్ జూబ్లీ కమిటీ సభ్యులు, సంఘ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేఎంసీలో డా. కే. శ్రీనివాస్, డా. జి. శారదలకు ఘన పదవీ విరమణ వీడ్కోలు

**సీనియర్ ప్రొఫెసర్ల సేవలు చిరస్మరణీయం- ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డా. కే. వెంకటేశ్వర్లు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)** కర్నూలు మెడికల్ కాలేజీ (కేఎంసీ)లో సుదీర్ఘకాలం సేవలందించిన ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ & హెచ్‌వోడీ డా. కే. శ్రీనివాస్, పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డా. జి. శారదలకు ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

కేఎంసీ న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఏపీ జీడీఏ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు డా. బ్రహ్మాజీ మాస్టర్ అధ్యక్షత వహించారు. అడిషనల్ డీఎంఈలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కే. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డా. కే. శ్రీనివాస్, డా. జి. శారదలు వైద్య విద్యాభివృద్ధికి, భావి వైద్యుల తయారీలో విశేష సేవలందించారని కొనియాడారు. సీనియర్ వైద్యుల అనుభవం, మార్గదర్శకత్వం వైద్యరంగానికి అమూల్యమైన సంపద అని, వారి స్థానాన్ని భర్తీ చేయడం అంత సులభం కాదని పేర్కొన్నారు.

ఏపీ జీడీఏ అధ్యక్షుడు డా. బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ, సంఘం కేవలం వైద్యుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాదని, సేవలందించిన వైద్యులను గౌరవప్రదంగా సన్మానించి వీడ్కోలు పలకడం కూడా సంఘం బాధ్యతేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా. సి.ఎస్.కే. ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్స్ డా. హరిచరణ్, డా. విజయ్ ఆనంద్ బాబు, డా. శ్రీరాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి, వివిధ విభాగాధిపతులు డా. రాజేష్, డా. మంజులాబాయి, డా. స్నిగ్ధ, డా. రమణ, ప్రొఫెసర్లు డా. రామశివ నాయక్, డా. జయరాం, ట్రెజరర్ డా. ధామం శ్రీనివాసులు, డా. రాంకృష్ణ నాయక్ తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నగర ప్రవేశ ద్వారాలు పరిశుభ్రతకు అద్దం పట్టాలి: కమిషనర్ చల్లా ఓబులేసు

**ఎన్‌హెచ్-44 సర్వీస్ రోడ్లలో పారిశుధ్య పనుల పరిశీలన ప్రత్యేక సిబ్బంది, వాహనంతో నిరంతర శుభ్రత చర్యలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)** నగరంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరికి తొలి చూపులోనే పరిశుభ్రమైన, అందమైన నగరం కనిపించేలా ప్రవేశ ద్వారాలను తీర్చిదిద్దాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోని ఎన్‌హెచ్-44 జాతీయ రహదారి సర్వీస్ రోడ్లపై జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.న్యూ కృష్ణనగర్, రామచంద్రనగర్, గుత్తి పెట్రోల్ బంక్, షరీన్‌నగర్ తదితర ప్రాంతాల్లో చేపట్టిన శుభ్రత కార్యక్రమాలను కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు. నగర ప్రవేశ ద్వారాల పరిశుభ్రత, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ ప్రాంతాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా వాహనం, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్ల వెంట చెత్త, మురుగు నిల్వలు లేకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్ల పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

అనంతరం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించి అక్కడి నిర్వహణపై ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, ఎ. శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జేసీ నోరు అదుపులో ఉంటేనే జిల్లా ప్రశాంతం

**న్యాయవాదులపై అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి -క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం**

**వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ గాజుల ఉమాపతి, -హరినాథ్ రెడ్డి మాజీ పిపి, గౌని నాగన్న అడ్వకేట్, రాజశేఖర్ మాజీ పిపి హెచ్చరిక**




**అనంతపురం ప్రతినిధి, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జేసీ నోరు అదుపులో ఉంటేనే జిల్లా ప్రశాంతంగా ఉంటుందని, న్యాయవాదులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని వైయస్సార్సీపీ లీడర్స్ నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగా తాడిపత్రి రాజకీయ పరిణామాలు మరింతగా వేడెక్కాయి. ఇటీవల తాడిపత్రిలో జూనియర్ న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండించి, గాయపడిన న్యాయవాదిని పరామర్శించిన తమపై టిడిపి సీనియర్ నాయకులు జేసీ ప్రభాకర్ రెడ్డి దాడి చేశారని, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. అనంతపురం నగరంలోని వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు గాజుల ఉమాపతి, సీనియర్ న్యాయవాది రాచమల్లు హరినాథరెడ్డి, గౌని నాగన్న, రాజశేఖర్ మాట్లాడుతూ జేసీ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లీగల్ సెల్ అనేది ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుందని, న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. దాడికి గురైన సహచర న్యాయవాదిని పరామర్శించడం తమ బాధ్యతేనని, ఆ చర్యను విమర్శించడం సమంజసం కాదన్నారు. దాడికి గురైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన 108 అంబులెన్స్ సిబ్బందిపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. జేసీ వ్యాఖ్యలు తాడిపత్రిలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నాయని, ప్రజలు, పోలీసులు ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. ఆయన భాష, ప్రవర్తనపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “జేసీ నోరు అదుపులో పెట్టుకుంటేనే జిల్లా ప్రజలు ప్రశాంతంగా ఉంటారు“ అని వ్యాఖ్యానించారు.

### తాడిపత్రిలో దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపుల రాజకీయాలు

న్యాయవాదులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రతి ఒక్కరూ సభ్యత, సంస్కారం పాటించాలని సూచించారు. జూనియర్ న్యాయవాదిపై దాడి ఘటనలో ఇప్పటికే కేసులు నమోదయ్యాయని గుర్తు చేస్తూ, చట్టం ముందు అందరూ సమానమేనన్నారు. తాడిపత్రిలో దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపుల రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించిన వారు, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరించే వారిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాయలసీమ వ్యాప్తంగా న్యాయవాదుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జేసీ ప్రభాకర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సంఘాలతో కలిసి నిరసనలు, ధర్నాలు చేపడతామని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ నారపరెడ్డి మాజీ పి పి, పి రాజశేఖర్ మాజీ పీపీ, నరసింహారెడ్డి అడ్వకేట్, కే శ్రీనివాస్ రెడ్డి అడ్వకేట్, నాగరాజు బాబు (బాబ్జి) మాజీ పిపీ తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్రం విఫలం : కాంగ్రెస్




**అనంతపురం అర్బన్, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** పోటీ పరీక్షల నిర్వహణలో వరుస లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వై. మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ప్రశ్నాపత్రాల లీకేజీలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజస్థాన్‌లోని కోటలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన “ ఛత్రోంకీ గూంజ్ “ ర్యాలీ దేశ యువత, విద్యార్థుల మనోభావాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. నీట్, ఎస్‌ఎస్‌సీ, ఏపీపీఎస్సీ, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో జరుగుతున్న లోపాల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని లేదా కేంద్ర ప్రభుత్వం ఆయనను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని నీట్, ఐఐటీ సీట్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చదువు పూర్తిచేసిన నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.

**విద్యా, ఉద్యోగ వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలి**

నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి మాట్లాడుతూ వరుస ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దులు, నియామకాలలో జాప్యం కారణంగా విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువత సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. విద్యా, ఉద్యోగ వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రశ్నాపత్రాల లీకేజీల వల్ల విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని, ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల బొజ్జప్ప, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నగర కాంగ్రెస్ నాయకుడు సుధాకర్, కుందుర్పి మండల సహాయ కార్యదర్శి గోపాల్, చైతన్య, చక్రవర్తి, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# బాబు గారు చిన్న తరహా పరిశ్రమలను ఆదుకోండి.

## వాటిని నమ్ముకున్న పేద కూలీల కడుపునింపండి.



**రైల్వే కోడూరు జూన్ 30 రిపబ్లిక్ న్యూస్.** ముగ్గురయికి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మంగంపేట ముగ్గురాయిని నమ్ముకుని చిన్న తరహా పరిశ్రమలను ఆదుకోవాలని వాటిని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కూలీల కడుపు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉమ్మడి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గల్ల శ్రీనివాసులు కోరినట్లు సోమవారం ప్రకటన ద్వారా విలేకరులకు తెలియజేశారు,

ఆదివారం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిసి ఆయన వినతి పత్రం అందజేసినట్లు తెలియజేశారు,

ఓబుళవారిపల్లి మండలం మంగంపేట లో ఏపీఎండీసీ ఖనిజాభివృద్ధి సంస్థ కొరకు ఇల్లు, భూములు,కోల్పోయి జీవనధార నిమిత్తం ఏర్పాటు చేసుకున్న చిన్న తరహా పరిశ్రమలు అయినటువంటి పల్వరైజింగ్ మిల్లులను గొప్ప మనసుతో ఆదుకోవాలని, వాటిని నమ్ముకుని జీవిస్తున్న పేద కూలీలను ఆదుకోవాలని కోరుకుంటున్నామన్నారు,. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే తనకున్న అనుభవం తో అభివృద్ధిలో స్వర్ణంధ్ర ప్రదేశ్ వైపు దూసుకెళ్తూ పరిశ్రమల స్థాపనే ధ్యేయంగా ముందుకు వేగంగా అడుగులేస్తూ అనునిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగంపేట మిల్లులకు న్యాయంచేసి మిల్లు యజమానులను ఆదుకోవాలని అందరూ ఎదురుచూస్తున్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి ఆలోచనతో ఏపీఎండీసీ యండి గా పని చేసిన వెంకయ్య చౌదరి చొరవతో ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఇక్కడ నివసించే పేద ప్రజల, కూలీల కుటుంబాల పిల్లలకు నాణ్యమయిన విద్యను అందించాలనే సంకల్పంతో ఒక కార్పొరేట్ స్థాయిలో స్కూల్ ని ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కొరకు ఆకాంక్షించే మంచి మనసున్న నాయకుడు చంద్రబాబు నాయుడికే ఈ ఘనత దక్కుతుంది. అప్పట్లో ముఖ్యమంత్రి సహకారంతో వెంకయ్య చౌదరి అన్ని గ్రామాలకు వాటర్ ప్లాంట్ లు మంజూరు చేసి మంచి నీటిని సరఫరా అయ్యేలా కృషిచేయడం ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు మరచిపోలేదు . ఏపీఎండీసీ మైనింగ్ ప్రాంతంలో వాహనాలు తిరిగే దారులన్నీ అప్పట్లో సిమెంట్ రోడ్లు గా తీర్చిదిద్ది వాటికి మధ్యలో లైటింగ్ ఏర్పాటు చేయడం కూడా జరిగింది..ఏపీఎండీసీ మైనింగ్ కొరకు అభివృద్ధిలో భాగంగా ఇక్కడ ఉన్న అన్ని గ్రామాల ప్రజలు సహకరించి వారి భూములను, ఇళ్లను కోల్పోవడం జరిగింది. అందులో కొందరు జీవనోపాధి కొరకు మిల్లులను నిర్మించుకుని వాటిమీదనే ఆధారపడి జీవిస్తున్నారు కానీ గత కొన్ని సంవత్సరాలుగా మిల్లులు సరిగ్గా నడవక చాలా మంది అప్పుల ఊబిలో కోరుకుపోయి బ్యాంకుల దగ్గర తెచ్చుకున్న అప్పులు కట్టలేక ఇబ్బందులు పడుతు ఆవేదన పడుతున్నారు,ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని మిల్లు యజమానులను మానవతా దృకృథం తో ఆదుకోవాలని ఈ ప్రాంత ప్రజలందరూ కోరుకుంటున్నారు.

# పేదలకు విద్యను దూరం చేస్తున్న కార్పోరేట్ ప్రవేట్ పాఠశాలలు




**కర్నూలు ప్రతినిధి, జూన్ 30(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అయ్యన్న, ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి ,ఎంవీఎస్ జిల్లా అధ్యక్షులు స్వామి దాసు నాగేంద్ర ,ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సీనియర్ వన్ ఎం అసదుల్లా ఖాన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి అలాగే పాఠశాలలే పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు మరియు ఇతర విద్యా సామగ్రిని అధిక ధరలకు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతం చేస్తున్నాయి అదనంగా, కొన్ని విద్యాసంస్థలు శాశ్వత భవనాలకు బదులుగా రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ, సరైన తరగతి గదులు, ఆట స్థలం, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ వంటి కనీస మౌలిక వసతులు లేకుండానే పాఠశాలలను నడుపుతున్నాయి దీనివల్ల విద్యార్థుల భద్రత, ఆరోగ్యం మరియు విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి.

అందువల్ల జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధికంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, సరైన మౌలిక వసతులు కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు అయ్య స్వామి, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తాం

**చిప్పగిరి జనసేన నాయకుడు కే.చిరంజీవి**





**చిప్పగిరి, జూన్, 30,( రిపబ్లిక్ న్యూస్)** జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని హామీ ఇచ్చామని మంగళవారం విలేకరుల సమావేశంలో చిప్పగిరి జనసేన నాయకుడు కే.చిరంజీవి తెలిపారు, కర్నూల్ మౌర్యఇన్ హోటల్ నందు జనసేన పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ పరిశీలికుడు ఉదయ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపామని, ఈ సందర్భంగా పార్టీ బలోపేతం సంస్థ గత అభివృద్ధి రానున్న కార్యక్రమాలపై ఆత్మీయంగా చర్చించామని, జనసేన పార్టీ అభివృద్ధికి మరియు దానిని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, అందుకే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని, నిబద్ధతతో పని చేస్తామని హామీ ఇచ్చామని చిప్పగిరి జనసేన నాయకుడు కే.చిరంజీవి తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆలూరు చత్రపతి, పెద్దవతురు రాజు, రంగస్వామి, లక్ష్మీకాంత్, భాష , తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులను దూషించిన జేసీపై చర్యలు తీసుకోవాలి : ఐలు




**అనంతపురం క్లాక్ టవర్, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** తాడిపత్రి న్యాయవాదిపై ఇటీవల జరిగిన దాడిని ఖండించిన అనంతపురం న్యాయవాదులపై మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఏఐఎల్‌యూ) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వీరమాసప్ప, ప్రధాన కార్యదర్శి ఎం. సతీష్ జేసీపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**న్యాయవాదులకు, న్యాయవృత్తికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి గురైన న్యాయవాదిని పరామర్శించేందుకు వెళ్లిన అనంతపురం సీనియర్ న్యాయవాదులు గౌని నాగన్న, రాజశేఖర్ యాదవ్ తదితరులపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం, న్యాయవాద వృత్తిని కించపరిచేలా మాట్లాడడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. అలాగే గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన 108 అంబులెన్స్ సిబ్బందిపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు.

జేసీ ప్రభాకర్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని న్యాయవాదులకు, న్యాయవృత్తికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు మాత్రమే కాకుండా న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఐలు ఆధ్వర్యంలో న్యాయవాదులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# బి.ఎల్.ఓ.ల నిర్లక్ష్యంపై మండిపడ్డ బీజేపీ మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్ కుమార్



**దేవనకొండ జూన్ 30 (ప్రజా పబ్లిక్ న్యూస్):-** దేవనకొండ మండలంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (సార్ ఐఆర్) నిర్వహణలోమండల ఇంచార్జ్ బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ లు ) తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఇంటింటికీ తిరిగి సర్వే చేయాల్సిన అధికారులు, ఆల చేయకుండా ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కిరణ్ కుమార్ లేవనెత్తిన ముఖ్య ప్రశ్నలు, డిమాండ్లు:ఇంటింటికీ ఎందుకు వెళ్లడం లేదు?: ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలు సేకరించాల్సి ఉండగా, బి.ఎల్.ఓ.లు ఒకే చోట కూర్చుని సర్వే ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. కొత్త ఓటర్ల భవిష్యత్తు ఏమిటి?: అధికారులు క్షేత్రస్థాయికి రాకపోవడం వల్ల 18 ఏళ్లు నిండిన యువత, కొత్త ఓటర్లు తమ పేరు నమోదు చేసుకునే అవకాశం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుల తడకగా జాబితా: మరణించిన వారి పేర్లు, వలస వెళ్లిన వారి వివరాలు సరిగా పరిశీలించకపోవడం వల్ల ఓటర్ల జాబితాలో భారీగా తప్పులు దొర్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అధికారుల పర్యవేక్షణ లోపం: మండల స్థాయి అధికారులు బి.ఎల్.ఓ.ల పనితీరును ఎందుకు పర్యవేక్షించడం లేదని, వారి వెనుక ఎవరి ప్రోద్బలం ఉందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజరి ఖాజా



**గుంతకల్ ప్రతినిధి జూన్ 30 ( రిపబ్లిక్ న్యూస్)** గుంతకల్ పట్టణం లో గల 22వ వార్డు నందు పాల్గొన్న ఎక్స్ మైనారిటీ అధ్యక్షులు గుజరి కాజా మరియు వలి భాష మాట్లాడుతూగుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం నియోజకవర్గం 22 వ వార్డ్ నందు ఆదేశాల మేరకు 22 వ వార్డ్లో 59 మరియు 60 పోలింగ్ బూత్లోనందు ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో బాగంగా ఈదురు సాయి కృపా / వర లక్ష్మి మేడంలు ఇంటిటా మరియు కోన్ని సెంట్రల్ ఓటర్లు ఫోరంలు 6/7/8 వార్డులోని ప్రజలకు ఇవ్వడం జరిగింది వారితో పాటు 22 వ వార్డ్ ఇంచార్జ్ ఎక్స్ కౌన్సిలర్, గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, షైక్ సైఫుల్లా,బోయ సురేష్ , ఎక్స్ జిల్లా మైనారిటీ ఆధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా , కె వలి భాష , వి.రహంతుల్లా,అజీమ్ ,సోహైల్ , జాకీర్ ,నబీ,మరియు ప్రజలు పాల్గొన్నారు..

# పర్యావరణ అభివృద్ధికి చెట్లు నాటిన రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు.

**రైల్వే కోడూరు జూన్ 30 రిపబ్లిక్ న్యూస్.**



రాష్ట్రంలో పర్యావరణం పచ్చదనం అభివృద్ధి చెందాలని అందులో భాగంగా సోమవారం కడప చెన్నై జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా పచ్చదనం పరిడవిల్లాలని చెట్లు నాటి నీరు పోసిన రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు, రైల్వే కోడూరు పట్టణం ముష్టేరు సమీపము నుండి రాఘవ రాజాపురం గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా అక్కడక్కడ చెట్లు లేని ప్రాంతాలలో పంచాయతీ ఇరిగేషన్ అధికారి శంకర రాజు ఆధ్వర్యంలో వేప కానగా, చింత, ఇంకా పలు రకాల చెట్లు నాటినట్లు ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై రెండవ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రులు ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లె పంచాయతీ మంగంపేట ఆర్ఆర్ ఐదు లో జరుగు గొప్ప కార్యక్రమం వికసిత్ భారత్ గ్రామీణ రోజ్గార్ పథక ప్రారంభోత్సవ సభకు వచ్చుచున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చిన్నట్లు రమేష్ తెలియజేశారు చెట్లు నాటడం వల్ల పర్యావరణం అభివృద్ధి చెందుతుందని, మూగజీవులకు ఆధారం, ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ వో శంకర్ రాజ్ ఆయన సిబ్బంది అమర్, చాంద్ బాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలు అందించిన పోలీసు అధికారులకు ఘన సన్మానం

## పదవీ విరమణ పొందిన 13 మంది పోలీసు అధికారులకు శాలువా, జ్ఞాపికలతో సత్కారం అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)**

కర్నూలు జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన 13 మంది పోలీసు అధికారులను జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి వారి విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ, పోలీసు శాఖతో పదవీ విరమణ అనంతరం కూడా వారి అనుబంధం కొనసాగుతుందని తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎలాంటి సంకోచం లేకుండా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను నేరుగా సంప్రదించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ అంగన్వాడీ టీచర్‌ను పరామర్శించిన ఎంపీ నాగరాజు

## నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం

## దాడులు, దౌర్జన్యాలను సహించబోమన్న ఎంపీ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)**



కర్నూలు జిల్లా ఆలూరు మండలం పెద్ద హోతూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ లేపాక్షమ్మ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు స్పందించారు. ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లేపాక్షమ్మ మాట్లాడుతూ, గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తి అసభ్య పదజాలంతో దూషించి అవమానపరచడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఎంపీకి వివరించారు. దీనిపై స్పందించిన ఎంపీ, బాధ్యుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బాధితురాలికి హామీ ఇచ్చారు. అనంతరం ఆలూరు ఎస్ఐ విజయ్‌తో మాట్లాడిన ఎంపీ, ఘటనకు సంబంధించి ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేశారో తెలుసుకుని, నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ, గతంలో కూడా గ్రామస్థులు వీరేష్ దౌర్జన్యాల గురించి తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. నిందితుడి వెనుక ఎంతటి వ్యక్తులు ఉన్నా చట్టం ముందు అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో దాడులు, దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని, ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంపీ హెచ్చరించారు.

# ఎడీసీసీ బ్యాంక్ మేనేజర్ జానకిరామరెడ్డి కి ఘన వీడ్కోలు



**అనంతపురం/గుత్తి,జూన్ 30:( రిపబ్లిక్ న్యూస్)** ఎడీసీసీ బ్యాంక్ గుత్తి బ్రాంచ్ మేనేజర్ శ్రీ వి. జానకిరామరెడ్డి పదవీ విరమణ సందర్భంగా బ్యాంకు ఆవరణలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జానకిరామరెడ్డి తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఖాతాదారుల విశ్వాసాన్ని పొందారని కొనియాడారు. బ్యాంకు అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందం, సుఖసంతోషాలతో కూడిన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఎడీసీసీ బ్యాంక్ సిబ్బంది, పామిడి ఎడీసీసీ బ్యాంక్ సిబ్బంది, పెద్దవడుగూరు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీటీసీ వెంకటేష్



**మంత్రాలయం, జూన్, 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

మంత్రాలయం గ్రామానికి చెందిన కరెంటు సుంకన్న అనారోగ్యంతో అకస్మాత్తుగా కన్నుమూసి కుటుంబ సభ్యులను, గ్రామస్తులను దుఃఖ సాగరంలో ముంచారు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సుంకన్న కుటుంబానికి అండగా స్థానిక ఎంపీటీసీ మేకల వెంకటేష్ మానవత్వంతో ముందుకు వచ్చారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందించి తన మానవీయతను చాటుకున్నారు. ఎంపీటీసీ మేకల వెంకటేష్ మాట్లాడుతూ…"సుంకన్న అన్న లాంటి వారు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరం. కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు చేయూత ఇవ్వడం మనందరి బాధ్యత. ఈ చిన్న సహాయం వారికి కొంత ఊరటనిస్తుందని ఆశిస్తున్నాను. దేవుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని ప్రార్థిస్తున్నాను" అని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకన్న మృతిపట్ల గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో ఎంపీటీసీ చూపిన చొరవను గ్రామస్తులు అభినందించారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పిద్దాం : మిద్దింటి కిషోర్



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 30 రిపబ్లిక్ న్యూస్**

18 ఏళ్ల వయసు నుండి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిద్దామని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పొదలపల్లి గ్రామంలో పర్యటించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఆయన గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా మిద్దింటి కిషోర్ మరియు బూత్ లెవెల్ అధికారులు బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితా రూపకల్పన మరియు మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జరగాలని సూచించారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి, వివరాలను నమోదు చేసే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అర్హత ఉన్న వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. నూతన ఓటు హక్కు కోసం యువత ముందుకు రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో యువతే కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ విజయకుమార్ రెడ్డి ,బి ఎల్ ఏ బాబు, శ్రీనివాసులు ,మరియు గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలు

## ఎద్దులకు బహుమతులు ప్రధానం



**మంత్రాలయం, జూన్, 30,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**మంత్రాలయం రైతుల కష్టానికి, ఎద్దుల శక్తికి ప్రతీకగా నిలిచే ఒక టన్ను బండలాగుడు పోటీలు మంత్రాలయం సంత మార్కెట్‌లో వైభవంగా జరిగాయి. టీడీపీ మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశ్ స్వామి వ్యాసరాజస్వామి ఆధ్వర్యంలో, ఆర్గనైజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. వెంకటస్వామి, వ్యాసరాజస్వామి, బొంబాయి శివ,ఎంపీటీసీ వెంకటేష్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు వరదరాజులు, క్లస్టర్ ఇంచార్జ్ పవన్ కుమార్ ఎస్సై మల్లికార్జున పూజలు చేసి పోటీలను ప్రారంభించారు. ఎస్సై మల్లికార్జున పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. ఈ పోటీలలో నుంచి దాదాపు 15 జతల ఎద్దులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులకు వినోదం పంచాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా పన్నాగ వెంకటేశ్ స్వామి మాట్లాడుతూ, "ఇది కేవలం పోటీ మాత్రమే కాదు. రైతు అన్నదాతగా, ఎద్దు వ్యవసాయానికి వెన్నెముకగా ఉన్న సంస్కృతికి నిదర్శనం. రైతులను గౌరవించడమే మా లక్ష్యం. ప్రభుత్వం కూడా వ్యవసాయాన్ని, రైతులను బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలి" అని అన్నారు. విజేతల వివరాలు:తీవ్ర పోటీ అనంతరం 1వ బహుమతి రూ.20,000 ఇమ్మానియేల్ జట్టు, 2వ బహుమతి రూ.15,000 గుండ్రాయి బీమా జట్టు, 3వ బహుమతి రూ.10,000 వనికి రాముడు జట్టు కైవసం చేసుకున్నాయి. విజేతలకు పన్నాగ వెంకటేశ్ స్వామి నగదు బహుమతులు అందజేశారు.



# జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్‌కు ఘన వీడ్కోలు

## నిబద్ధత, పారదర్శకతతో సేవలందించిన అధికారిగా కలెక్టర్ డా. ఏ. సిరి ప్రశంసలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)**



జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన అశోక్ కుమార్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి కొనియాడారు. కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కలెక్టర్ అశోక్ కుమార్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తన సర్వీస్ కాలమంతా అశోక్ కుమార్ అత్యంత నిబద్ధత, నిజాయితీ, పారదర్శకతతో విధులు నిర్వహించి పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ సేవలో సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించి పదవీ విరమణ పొందడం ఒక మైలురాయిగా అభివర్ణించారు. ఆయన భావి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, సీపీఓ భారతి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూనతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నీటి నాణ్యత పై అవగాహన కల్పించాలి

## ప్రతి గ్రామంలోనూ రాగునీరు టెస్ట్ చేయాలి -ఓర్వకల్లు ఎంపీడీవో నాగ అనసూయ



**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 30(రిపబ్లిక్ న్యూస్)**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నందు ఎంపీడీవో నాగ అనసూయ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవో మరియు అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూఎస్ వారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారులకు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మరియు గ్రామంలో నీటి సరఫరా చేయు వాటర్ మెన్ లకు నీటి నాణ్యత ప్రమాణాలపై అవగాహన మరియు నీటి టెస్టింగ్ కిట్ల పంపిణీ చేసి ప్రతి గ్రామంలో 15 రోజులకు ఒకమారు నీరు టెస్టింగ్ చేయవలెనని తెలియజేస్తూ గ్రామపంచాయతీలో ఉన్న నిధులతో అత్యవసర నీటి సరఫరా పనులు మరియు



పారిశుద్ధ పనులు గైకొనవలనని తెలియజేయడమైనది అందులో భాగంగా ప్రభుత్వం ద్వారా రాబడుచున్న ఐవిఆర్ఎస్ కాల్స్ విషయమై గ్రామంలో ప్రజలందరికీ అవగాహన కల్పించవలసినదిగా తెలియజేయడమైనది. గ్రామంలో ప్రతి 15 రోజులకు ఒక మారు నీటి ట్యాంకులు శుభ్రము తప్పకుండా చేయవలసినదిగా వాటర్ మెన్ లకు సూచనలు జారీ చేయడమైనది.

# పదవి విరమణ పొందిన పాములపాడు ఎంఈఓ-2 ఏ.సుభాషిణి దేవికి ఘనంగా సన్మానం చేసిన ఉపాధ్యాయులు

**పాములపాడు జూన్-30 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఈ రోజు ఎంఈఓ,-2 ఏ.సుభాషిణి దేవి రిటైర్మెంట్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాములపాడు మండల ఎంఈఓ-1 బాలాజీ నాయక్ పాల్గొనగా, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీధర్ రెడ్డి అధ్యక్షులుగా ఉండి కార్యక్రమాన్ని నడిపించడం జరిగింది. కార్యక్రమం మధ్యలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమం పూర్తి అయిన పిమ్మట విద్యార్థులకు, వచ్చిన అతితులందరికి విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ.సుభాషిణి దేవి విద్యా వ్యవస్థలో సుమారురుగా 36 సంవత్సరాలు



పనిచేయడం జరిగిందన్నారు. అనంతరం అందరూ ఏ.సుభాషిణి దేవికి ఎంఈఓ బాలాజీ నాయక్ మరియు మండలంలోని ఉపాధ్యాయులందరూ శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కలబండి.రాజశేఖర్, హైమావతి, శారద, మనోరంజని, స్వామి శేఖర్, దామరేకుల రవి, సుబ్బనాయక్, రాంప్రసాద్, నజీర్ భాష, శ్రీనివాసులు, ఖాజా హుస్సేన్, ద్రాక్షాయని బాయి, సుహాసిని, చిన్న భారతి, శివ నాగలక్ష్మి, జయలత, విజయబాబు, ఏ.సుధాకర్, మల్లిక, రవీంద్ర నాయుడు, రమణి బాయి, మురళి రంగారెడ్డి, రామకృష్ణ, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామమూర్తి, మరియు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

# రైతుల కోసం పోరాడితే కేసులా...?

## ప్రశ్నిస్తే 'రౌడీ షీటర్' ముద్రా

### ప్రభుత్వం అంటే పరిపాలన చేయాలి... ప్రతీకారం కాదు

### వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్




**అనంతపురం క్రైమ్, జూన్ 30,(రిపబ్లిక్ న్యూస్):** అమరావతి రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవడానికి వెళ్లిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులపై దాడులకు పాల్పడటం, అనంతరం వారిపైనే కేసులు నమోదు చేయడం కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవీన్ రెడ్డి, విజయ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రైతుల కోసం గళమెత్తిన వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య పై కేసు నమోదు చేయడమే కాకుండా, అధికారానికి అనుకూలంగా ఉన్న కొన్ని మీడియా సంస్థలు ఆయనను "రౌడీ షీటర్"గా ప్రచారం చేశాయని ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనపై రౌడీ షీట్ నమోదైందని అధికారికంగా ఎక్కడా నిర్ధారణ లేకపోయినా, అలాంటి ముద్ర వేయడం మీడియా నైతిక విలువలకు విరుద్ధం కాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ప్రశ్నలు వేస్తే 'రౌడీ', రైతుల పక్షాన నిలిస్తే 'నేరస్థుడు' అనే ముద్ర వేయడమే ఇప్పుడు కొత్త పాలనా విధానమా? ఇదేనా నారా లోకేష్ చెప్పే సుపరిపాలన? ఇదేనా పవన్ కళ్యాణ్ కలల ఆంధ్రప్రదేశ్? అని ఎద్దేవా చేశారు.

**అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వారినే మౌనం**

మంత్రి నారా లోకేష్ విద్యా సంస్కరణల పేరుతో సభల్లో గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ వాస్తవానికి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే నిర్ణయాలే తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు కనీస సౌకర్యాల లేమి, హాస్టళ్ల దుస్థితి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై నెలకొన్న అనిశ్చితి వంటి సమస్యలు పెరుగుతున్నా ప్రభుత్వం ప్రచారాలకే పరిమితమైందన్నారు.ప్రశ్నించే గొంతుకగా వస్తానన్న పవన్ కళ్యాణ్, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వారినే మౌనం చేయడాన్ని చూస్తూ ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని రైతులపై దాడులు జరిగినప్పుడు ఆయన గొంతు ఎందుకు వినిపించడం లేదు? విద్యార్థుల సమస్యలు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు మీరు మాపై "కేసులు పెట్టొచ్చు... కానీ గొంతులు నొక్కలేరని "రైతు కోసం, విద్యార్థి కోసం మాట్లాడటం నేరమైతే... ఆ నేరం మేము మళ్లీ మళ్లీ చేస్తామని "పోరాటం మా వైస్సార్సీపీ రక్తంలో ఉందని తెలియజేసారు. వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నగర అధ్యక్షులు కైలాష్ మాట్లాడుతూ పుస్తకాలు లేవు... ఉపాధ్యాయులు లేరు... ఉద్యోగాలపై స్పష్టత లేదు... కానీ ప్రచారంలో మాత్రం విద్యా విప్లవం అంటున్నారు.

**మాట్లాడిన వారినే లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య**

ఇది విద్యా సంస్కరణా? లేక ప్రభుత్వ విద్యపై ప్రయోగాలా? అని నిలదీశారు.రైతుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నా, రైతులకు అండగా నిలిచిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రభుత్వం అసహనానికి నిదర్శనమన్నారు. రైతును కాపాడాల్సిన ప్రభుత్వం రైతు తరపున మాట్లాడిన వారినే లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతులు, యువత, విద్యార్థుల కోసం పెద్ద పెద్ద మాటలు చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అని నిలదీశారు."రెడ్ బుక్" అంటే చట్టం కంటే పైచేయి సాధించే పుస్తకమా? లేక అధికారాన్ని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టే మార్గదర్శకమా? అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరపున పోరాడే నాయకులను అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా వైఎస్సార్సీపీ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. కేసులతో భయపెట్టవచ్చు... కానీ ప్రజల గొంతును అణిచివేయలేరు. రైతులు, విద్యార్థులు, యువత తరపున పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, నవీన్,హరీష్, అశోక్,బబ్లు, బాబా ఇమ్రాన్,రఫీ,చరణ్, ఫయాజ్,మధు,రఘు,శేఖర్,విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఖనిజ నిల్వల గుర్తింపునకు మినరల్ మ్యాపింగ్

### ఖనిజ సంపదపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్.. ఆదాయం పెంపే లక్ష్యంగా కీలక ఆదేశాలు

### ఖనిజాలకు రాష్ట్రంలోనే విలువ జోడింపు ద్వారా ఆదాయం పెంచడంపై ప్రత్యేక దృష్టి

### అరుదైన ఖనిజాల వెలికితీతకు క్లస్టర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన

### టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక సరఫరాను పటిష్టంగా పర్యవేక్షించాలని స్పష్టం



**అమరావతి, జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :** రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అపారమైన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సమగ్రమైన 'మినరల్ మ్యాపింగ్' చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేవలం ముడి ఖనిజాలను వెలికితీయడమే కాకుండా, వాటికి రాష్ట్రంలోనే విలువ జోడించే (వాల్యూ యాడిషన్) ప్రక్రియలను ప్రోత్సహించడం ద్వారా గరిష్ఠ ప్రయోజనం పొందాలని స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "దేశంలోని కొన్ని రాష్ట్రాలు కేవలం ఖనిజాల ద్వారా వచ్చే ఆదాయంతోనే రెవెన్యూ మిగులు సాధిస్తున్నాయి. మన రాష్ట్రంలోనూ ఖనిజ సంపదకు మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా విస్తృత అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీఎండీసీ ద్వారా ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. దీనిపై నిపుణులతో అధ్యయనం చేయించి, ఒక పటిష్టమైన విధానాన్ని రూపొందించాలి" అని అన్నారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా వంటి ఖనిజాలకు ఇక్కడే విలువ జోడింపు ప్రక్రియలు జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

**అరుదైన ఖనిజాలపై ప్రత్యేక దృష్టి**

ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాల్లో కీలకంగా ఉపయోగపడే అరుదైన భూ ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్)పై సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఏపీ, ఒడిశా, కేరళ రాష్ట్రాల్లో లభ్యమయ్యే ఈ ఖనిజాల కోసం ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. టైటానియం, ఇలమనైట్, మోనజైట్ వంటి అత్యంత విలువైన ఖనిజాల నిల్వలను కచ్చితంగా అంచనా వేయాలన్నారు.

అలాగే, రాష్ట్రంలోని జొన్నగిరి, చిత్తూరు జిల్లా చిగురుగుంట ప్రాంతాల్లో ఉన్న బంగారం నిల్వలపై మరింత లోతుగా అధ్యయనం చేసి, ఇతర బ్లాకుల్లోనూ అన్వేషణ జరపాలని గనుల శాఖకు సూచించారు. రాష్ట్రంలో మొత్తం 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్, ఇతర విలువైన ఖనిజాలను గుర్తించినట్లు అధికారులు ఈ సమావేశంలో సీఎంకు వివరించారు.

ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఇసుక విధానంలో పారదర్శకతకు, అక్రమాలకు తావులేకుండా చూడటానికి టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. "ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల ఆదాయాన్ని వదులుకుని ఇసుకను ఉచితంగా అందిస్తోంది. ఇది దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే" అని స్పష్టం చేశారు.

# పాత వాహనాలకు ఈ20 ప్రమాదమా?..

## సుప్రీంకోర్టులో కేంద్రం ఏం చెప్పింది?

### ఈ20పై అధ్యయనం కొనసాగుతోందని కేంద్రం వెల్లడి

### వచ్చే ఏడాదికి పూర్తి ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్న ప్రభుత్వం

### 20% ఇథనాల్ విధానం కొనసాగుతుందని స్పష్టీకరణ

### పాత వాహనాలపై ప్రభావం ఉంటుందనడానికి ఆధారాలు లేవన్న కేంద్రం




**న్యూఢిల్లీ,జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ (ఈ20) కలిపే కార్యక్రమంపై ఇంకా ప్రయోగాత్మక అధ్యయనం కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ విధానం వల్ల ఎలాంటి ప్రభావం ఉంటుందో వచ్చే ఏడాదికి స్పష్టమైన ఫలితాలు అందుతాయని వెల్లడించింది. పాత వాహనాలపై ఈ20 పెట్రోల్ ప్రభావం చూపుతుందన్న చర్చలు కొనసాగుతున్న వేళ కేంద్రం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ20 ఇథనాల్ సరఫరాకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇథనాల్ సరఫరా ఒప్పందాలు ఇప్పటికే ఖరారయ్యాయని, వాటిలో ఒక్కో సంస్థ కోసం మార్పులు చేస్తే దేశవ్యాప్తంగా అమలవుతున్న కార్యక్రమంపై ప్రభావం పడే అవకాశం ఉందని చెప్పారు. అయితే, పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న ప్రభుత్వ నిర్ణయం మారే అవకాశం లేదని అటార్నీ జనరల్ స్పష్టం చేశారు. ఇథనాల్ సరఫరా పరిమాణం మాత్రం డిమాండ్, ఇతర పరిస్థితులను బట్టి మారవచ్చని తెలిపారు. ఈ20 పెట్రోల్‌పై కొంతకాలంగా వినియోగదారుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పాత వాహనాల ఇంజిన్‌కు నష్టం కలిగే ప్రమాదం ఉందని, మైలేజ్ తగ్గే అవకాశం ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే అలాంటి ఆరోపణలకు ఇప్పటివరకు శాస్త్రీయ ఆధారాలు లేవని కేంద్రం చెబుతోంది.ఇథనాల్ మిశ్రమం వల్ల ముడి చమురు దిగుమతులు తగ్గి విదేశీ మారక నిల్వలు ఆదా అవుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు ఈ కార్యక్రమం వల్ల రూ.1.4 లక్షల కోట్లకు పైగా విదేశీ మారక వ్యయం తగ్గిందని పేర్కొంది. రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు కర్బన ఉద్గారాలు కూడా తగ్గుతాయని వివరించింది.దేశవ్యాప్తంగా ఈ20 పెట్రోల్ సరఫరా ఇప్పటికే ప్రారంభమైంది. 20 శాతం ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన గడువుకంటే ఐదేళ్ల ముందే, 2025లోనే సాధించింది. ఇప్పుడు 2030 నాటికి ఈ మిశ్రమాన్ని 30 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఉరుము కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్ కల్పించేందుకు కృషి

## ఏపీ మాల మహానాడు నాయకుల హామీ



**శ్రీ సత్యసాయి / చెన్నేకొత్తపల్లి సంక్షేమం, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** ధర్మవరం డివిజన్ పర్యటనలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏపీ మాల మహానాడు నూతన కమిటీ సభ్యులు మంగళవారం చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని ఉరుము కళాకారుల కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.గ్రామంలో సుమారు 20 కుటుంబాలు సంప్రదాయ ఉరుము కళపై ఆధారపడి జీవిస్తున్నాయని నాయకులకు వివరించారు. ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు, పెన్షన్‌తో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కళాకారులు కోరారు. ఈ సందర్భంగా ఉరుము కళాకారుడు సత్యనారాయణ మాట్లాడుతూ తరతరాలుగా ఈ కళనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని, భక్తులు ఇచ్చే కానుకలతోనే కుటుంబాన్ని పోషిస్తున్నామని తెలిపారు. ఉరుము కళ విశిష్టత, అమ్మవారి జాతరల్లో దాని ప్రాధాన్యాన్ని వివరించారు.అనంతరం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర కళాకారులతో కలిసి కొద్దిసేపు ఉరుము వాయించారు.శ్రీ సత్యసాయి జిల్లా ఏపీ మాల మహానాడు అధ్యక్షుడు ఎం.ఎన్. మూర్తి మాట్లాడుతూ ఉరుము కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు. కళాకారులతో జిల్లా స్థాయిలో భారీ శోభాయాత్ర నిర్వహించి వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాల మహానాడు జిల్లా కోశాధికారి కురుగుంట గోవిందు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

## పీడీఎస్‌యూ విద్యార్థులు కరపత్రాల విడుదల




**అనంతపురం / రాయదుర్గం, జూన్ 30, (రిపబ్లిక్ న్యూస్):** జూలై 10, 11 తేదీల్లో పలాసలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతుల్లో జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య, విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, విద్యార్థి ఉద్యమాల భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించిన హామీ అమలుకాలేదని విమర్శించారు. విద్య, వైద్యం, రైల్వే, రక్షణ వంటి ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. ఇదే తరహా విధానాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తోందని అన్నారు.రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వేల కోట్ల రూపాయల మేర పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను కుదించే చర్యలను నిలిపివేయాలని, ఉపాధ్యాయులకు విద్యాబోధనేతర పనులు అప్పగించరాదని కోరారు. యూనివర్సిటీల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు జహీద్, నవీన్, రఘు, యోగేష్, రామ్‌చరణ్, రాజు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:తాహాశిల్దార్ పార్వతి




**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 30 రిపబ్లిక్ న్యూస్** సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపుమాపాలని మండల తాహాశిల్దార్ పార్వతి పిలుపునిచ్చారు.పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని(సివిల్ రైట్స్ డే) పురస్కరించుకొని పరిఠిదొన ఎస్సీ కాలనీలో తహసీల్దార్ పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిడ మాట్లాడారు.ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగిఉండాలని, ప్రతి ఒక్కరూ చట్టం పైన అవగాహన కల్గిఉండాలని, అప్పుడే తమ హక్కులను కాపాడుకోగలరని ఆవిడసూచించారు.నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని పేర్కొన్నారు. ప్రతి నెలా చివరి రోజున గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలో సామిరెడ్డిపల్లి, పరికిదొన హరిజన వాడలో మంచినీటి సౌకర్యం సరిగా లేదని గ్రామస్తులు అడగ్గా డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. డ్రైనేజీ వ్యవస్థ పైన అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ ప్రస్తుతానికి ఫండ్స్ లేవని, ఫడ్స్ వచ్చిన వెంటనే అధికారుల ఆమోదంతో పరిష్కారం చూపుతామన్నారు.వ్యవసాయ శాఖ అధికారులను వేరు శనెగకాయలను అడగగా స్టాకు దించుతున్నారని, అనుమతులు రాగానే పంపిణీ చేస్తామన్నారు.పశు సంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, పశు వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఎస్.ఎ.గఫూర్, విద్యుత్ శాఖ ఏఈ శశిధర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సురేష్ బాబు,పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పవన్ కుమార్ ,డిఆర్ డిఎ వెలుగు ఏపియం సుబ్రమణ్యం,రెవిన్యూ ఇన్స్పెక్టర్ భరత్,వ్యవసాయశాఖ అధికారి శివ,మండల వైద్యాధికారిణి డాక్టర్ మోనా, మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శులు లోకేష్, శ్రీనివాసులు,గ్రామ రెవిన్యూ అధికారిణి జీవన జ్యోతి,వెలుగు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సుగుణమ్మ, సంఘమిత్ర రమాదేవి,నాయకులు పతి, చెగ్రాయలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా పరిశ్రమల అధికారి పదవి విరమణ కార్యక్రమం

**అంకితభావంతో, క్రమశిక్షణతో, నిజాయితీ**

**సేవలకు నిలువుటద్దం ప్రకాష్ రావుజిల్లా పరిశ్రమల అధికారిగా ఆ శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తి పదవీ విరమణ మీ జీవితంలో,కొత్త ఆనందాలకు, అనుభవాలకు నాంది**

**పలకాలి జిల్లా పరిశ్రమల అధికారిగా పదవి విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమ సింగ్ వెల్లడి**





**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 30 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా పరిశ్రమల అధికారిని ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్అధికారులుజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అంకిత భావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ జిల్లా పరిశ్రమల శాఖకు వన్నెతెచ్చిన వ్యక్తిగా ఆయన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.
మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 30 సంవత్సరాల సుదీర్ఘకాలం పనిచేసి జిల్లా పరిశ్రమల అధికారిగా పదవీ విరమణ పొందుతున్న రాయల ప్రకాష్ రావు సన్మాన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవీ విరమణ (రిటైర్మెంట్ ) అనేది జీవితంలో ఒక గొప్ప ఘట్టం. వారి సుదీర్ఘమైన శ్రమను, అనుభవాన్ని గుర్తించి అభినందించడానికి కొన్ని అద్భుతమైన వేదికగా నిలుస్తుంది అన్నారు
ప్రభుత్వ సేవలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారిగా ఉద్యోగి పాత్ర ఎంతో విలువైనదని, పదవీ విరమణ పొందిన జిల్లా పరిశ్రమల అధికారి తమ విధి నిర్వహణలో నిష్కళంకమైన సేవలు, కర్తవ్యనిష్ఠ, మానవీయ విలువలను చాటుతూ పరిశ్రమల శాఖ ప్రతిష్ఠను పెంపొందించారని ప్రశంసించారు. ఉద్యోగ జీవితం ముగిసినా సమాజానికి వారి అనుభవం,



సేవా భావం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారుఅనంతరం బంధువులు, జిల్లా పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు, స్నేహితులు, పూల బొకే శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలి

**మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి**





**అందోల్ ప్రతినిధి జూన్ 30 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సమాజంలో మానసిక ప్రశాంతతకు, ఉన్నతమైన జీవన విధానానికి భక్తిభావం ఎంతో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి పిలుపునిచ్చారు. ఆందోల్ మండలం పరిధిలోని సంగుపేట గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మఠం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి దైవస్మరణే ఏకైక మార్గమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, భక్తి మార్గంలో పయనిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉదయ్, ఖాదిరాబాద్ రమేష్, సర్పంచ్ రామచంద్ర రెడ్డి, రవీందర్ గౌడ్, రాధ కృష్ణ గౌడ్,ప్రతాప్గౌడ్, సంతోష్ గౌడ్, ప్రశాంత్ , ప్రణయ్, శంకర్ గౌడ్, గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్**



**అనంతపురం/గుత్తి, జూన్ 30: (రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ సమావేశం మంగళవారం గుత్తిలోని ఆర్ అండ్ బి బంగ్లాలో పట్టణ అధ్యక్షుడు బి.సి. వెంకప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల క్రమశిక్షణ, ఎస్ఐఆర్ కార్యక్రమం, పార్టీ విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి సంస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీని బలపరచడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.అనంతరం గుత్తి మండలం అనగానిదొడ్డి గ్రామంలో మొక్కజొన్న విత్తనాల కొనుగోలు విషయంలో జరిగిన అవకతవకలపై ఆయన స్పందించారు. రైతులను మోసం చేసిన సంబంధిత కంపెనీపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా బీజేపీ గుత్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బావిగడ్డ ఓబులయ్య మాట్లాడుతూ, సదరు కంపెనీ రైతులను తప్పుదోవ పట్టించి తీవ్ర నష్టాలకు గురిచేసిందని ఆరోపించారు. బాధిత రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చామంతుల ప్రేమ్ కుమార్, నూరుల్ హసన్ భాష, సీనియర్ నాయకులు చేనేత సెల్లు, మాజీ మనోహర్, బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జ్ తిమ్మారెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రంగరాజు, జిల్లా కార్యదర్శులు బల్క నారాయణరెడ్డి, కవితా శర్మ, సీనియర్ నాయకుడు బాబయ్య, మాజీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వీరోజి రావు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరీం, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బండారు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేపల్లి లక్ష్మయ్య, పట్టణ ఉపాధ్యక్షులు వై. రాజశేఖర్ రెడ్డి, రవిబాబు, పట్టణ కార్యదర్శి శైలజ, పట్టణ ఖజాంచి



వరప్రసాద్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కందుల హేమలత, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఓం ప్రకాష్ యాదవ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు వసంత్, పట్టణ కార్యదర్శి గంగాధర్ స్వామి, ఓబీసీ నాయకుడు నారాయణస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం జన్మదిన వేడుకలు ఘనంగా







**అందోల్ జూన్30( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర జర్నలిస్టులు, సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆబేద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి నరేష్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి బాగయ్య, ఉపాధ్యక్షులు బుచ్చయ్య, కోశాధికారి నాగరాజు, ఆర్గనైజర్ సెక్రటరీ సుకుమార్ తదితరులు పాల్గొని వెంకటేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి జీవితంలో ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# అల్మాయిపేట్ గ్రామంలో గో టు విలేజ్ కార్యక్రమం

**మాదిగ విద్యార్థులతో సమావేశం**

**మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి.**





**అందోల్ నియోజకవర్గం ప్రతిని జూన్ 30 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామంలోపద్మశ్రీ మందకృష్ణ మాది గారి ఆదేశాల మేరకు అల్మయిపేట్ గ్రామంలో బహుజన నాయకుడు బుచ్చయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదిగ విద్యార్థులను ఉన్నత చదువులు చదువుకోవాలని చదువు మధ్యలో డ్రాప్ అవుట్లు కావద్దని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాటం ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను వినియోగించుకోవాలని వివరించడం జరిగింది,జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా పండగల జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంధగల్ల వీరయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు,సంతోష్ మాదిగ మాజీ కౌన్సిలర్ అందోల్, మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండల Tuwj- H 143 యూనియన్ (ప్రెస్ క్లబ్) ఏకగ్రీవ ఎన్నిక





**మల్లాపూర్ జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల Tuwj`H 143 యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక వెంకటేశ్వర దేవాలయం లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, గంగుల రాంగోపాల్, జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు శిఖరి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అంజు గౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు గా సుతరి కృష్ణమాచారి , అధ్యక్షులుగా రుద్ర రాంప్రసాద్ , ఉపాధ్యక్షులుగా ఉడుగుల గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా నూనె ఆంజనేయులు, కార్యదర్శిగా మోర సతీష్ , కోశాధికారిగా ఆదరి రాజేందర్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు కనుక సంజీవ్, జిల్లా కార్యదర్శి తోకల పవన్,ఎలక్ట్రానిక్ మీడియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంబి మహేష్, తాజా మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్, సభ్యులు ఆకుతోట నర్సయ్య, జరుపుల రమేష్, వంగ శేఖర్, దొంతి సుధాకర్, ఎగ్యారపు శ్రీనివాస్, బండారి వెంకటేష్, మూడంపల్లి మహేష్ పాల్గొన్నారు.

## జోగిపేటలో 15 వార్డులో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ సత్యనారాయణ ( చిట్టిబాబు )



**అందోల్ ప్రతినిధి జూన్ 30( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 15 వ వార్డులో ఎస్ ఐ ఆర్ బూత్ లెవల్ ఓటర్ లిస్ట్ ప్రక్రియ మొదలయ్యింది బి ఎల్ ఓ స్వరూప గారి ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి నెంబర్ ఆధారంగా ఓటు హక్కు కలిగి ఉన్న అలాగే చేర్పులు మార్పులు చనిపోయినవారి ఓటు డబల్ వచ్చిన వారి ఓటు 2002 ఓటరు లిస్ట్ ఆధారంగా తీసుకొని అందులో ఓటు హక్కు కలిగి ఉన్నవారికి లేని వారికీ కచ్చితంగా ఫాహమ్ నింపాల్సిన అవసరం ఉంది ప్రతి ఒక్కరూ కొత్త ఓటు వచ్చినవారు కొత్త గా ఫామ్ నింపాల్సిన అవసరం ఉంది ఈ కార్యక్రమం లో గౌరవ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి గారు. 15 వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)గారు మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ జీషన్ గారు ఆత్మ కమిటి డైరెక్టర్ 15వ వార్డు బి ఎల్ ఓ ఎండీ ఖాలేదు మరియు బి ఎల్ ఓ స్వరూప గారు నాయకులు అడ్డు పాల్గొన్నారు

# యూట్యూబ్ వీడియోలు చూసి ఇంట్లో కాన్పు చేసుకున్న మహిళ.. రక్తస్రావంతో మృతి

**తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో విషాదం**

**తొలి కాన్పు సమయంలో సిజేరియన్ అయిన వైనం**

**రెండో కాన్పును ఇంట్లోనే ప్రయత్నించిన 32 ఏళ్ల మహిళ**

**తిరుప్పూర్ జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :**
తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో ఒక హృదయవిదారక ఘటన వెలుగుచూసింది. కేవలం యూట్యూబ్ వీడియోల సమాచారాన్ని నమ్మి, ఇంట్లోనే ప్రసవం చేసుకోవడానికి ప్రయత్నించిన 32 ఏళ్ల శశికళ అనే మహిళ తీవ్ర రక్తస్రావంతో ప్రాణాలు కోల్పోయింది.శశికళకు ఇది రెండో ప్రసవం. మొదటి కాన్పు సమయంలో ఆమెకు సిజేరియన్ అయింది. దాంతో అల్లోపతి వైద్యంపై ఒక రకమైన విరక్తి పెంచుకున్న ఆమె, ఈసారి ఎలాగైనా సహజ పద్ధతిలోనే ప్రసవం కావాలని గట్టిగా అనుకుంది. మళ్లీ సిజేరియన్ అవుతుందేమోనన్న భయంతో, ఈ కుటుంబం రెగ్యులర్ వైద్య పరీక్షలను, ప్రభుత్వ ఆరోగ్య కార్యకర్తల సూచనలను పూర్తిగా పక్కన పెట్టేసింది. యూట్యూబ్‌లో వచ్చే వీడియోలను చూసి ఇంట్లోనే కాన్పు చేసుకోవాలని నిర్ణయించుకుంది.చివరకు అనుకున్నట్టుగానే శశికళ ఇంట్లోనే ఒక ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చింది. కానీ, ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. కాన్పు పూర్తయ్యాక ప్లజెంటా (మాయ)కు సంబంధించిన తీవ్రమైన సమస్యలు తలెత్తడం, విపరీతంగా రక్తస్రావం అవ్వడంతో ఆమె పరిస్థితి విషమించింది. కంగారుపడిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను పెరుందురైలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి, అక్కడి నుంచి మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ... అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో వైద్యులు ఆమెను కాపాడలేకపోయారు.ప్రస్తుతం ఆ నవజాత శిశువు సురక్షితంగానే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందకపోయినప్పటికీ, పోలీసులు సుమోటోగా స్పందించి శశికళ భర్త కొలంతైసామిపై కేసు నమోదు చేశారు. సరియైన అవగాహన లేని ఆన్‌లైన్ ఆరోగ్య చిట్కాలు, సలహాలు నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ప్రసవ సమయాల్లో కచ్చితంగా నిపుణులైన వైద్యుల పర్యవేక్షణ అవసరమని ఆరోగ్య శాఖ అధికారులు, పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు తక్షణ న్యాయం









**నంద్యాల బ్యూరో, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
ఎస్సీ, ఎస్టీ బాధిత కేసులలో సంబంధీకులకు తక్షణ న్యాయం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాష స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, నంద్యాల మరియు డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, డివియంసి కమిటీ సభ్యులు బాల నాగన్న, కాశన్న, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, , మురళి తదితరులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాష మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో అధికార యంత్రాంగం బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ స్పందనతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పురోగతిపై వివరాలు తెలియజేస్తూ, ఏప్రిల్ 2022 నుంచి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం 387 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని తెలిపారు. ఈ కాలంలో 682 మంది బాధితులకు రూ. 9.2 కోట్ల పరిహారం అందించినట్లు చెప్పారు. అలాగే మార్చి 2026 నుండి జూన్ 2026 వరకు నమోదైన 13 కేసుల్లో 24 మంది బాధితులకు రూ. 34.75 లక్షలు ఆర్థిక సాయంగా పంపిణీ చేసినట్లు వివరించారు. సఫాయి కర్మచారుల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి వేతనాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సఫాయి కర్మాచారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు సూచించారు. సఫాయి కర్మచారుల స్కీముల కొరకు బ్యాంకర్స్ తో సమావేశాలు ఏర్పాటు చేయాలని మెంబర్స్ కోరారు.

# నంద్యాల జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు




**నంద్యాల బ్యూరో, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా కేంద్రంలోని "వందేమాతరం సమావేశ మందిరం"లో బాలల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలుపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్/ వేటకూరి సూర్యనారాయణ రాజు తో పాటు కమిషన్ సభ్యులు చల్ల మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, , ఐసీడీఎస్, పోలీస్, లేబర్, ఎడ్యుకేషన్ తదితర శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. బాలలపై జరిగే అన్యాయాలు, పోక్సో కేసులు, జేజే యాక్ట్ కేసులకు సంబంధించి పోలీస్, ఐసీడీఎస్, లేబర్, ఎడ్యుకేషన్ శాఖల వద్ద ఉన్న సమాచారంలో వ్యత్యాసాలు ఉండకుండా చూసుకోవాలన్నారు. కేసు నమోదైన 60 రోజుల్లో చార్జ్‌షీట్ ఫైల్ అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. గ్రామ, వార్డు స్థాయి కమిటీల బలోపేతం కావాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 0 నుండి 18 సంవత్సరాల పిల్లల కోసం ప్రవేశపెట్టిన పథకాలు క్షేత్రస్థాయిలో అందరికి చేరాలన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులో "బాలల రక్షణ కమిటీలను" క్రియాశీలకంగా పనిచేయాలన్నారు..బాల్య వివాహాలు, డ్రాపౌట్ల నివారణ కొరకు గ్రామ స్థాయి కమిటీలు నిరంతరం నిఘా ఉంచి, బాల్య వివాహాలను అరికట్టాలి. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా స్థానిక పరిపాలనా వ్యవస్థ బాధ్యత తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బాలల స్నేహపూర్వక జిల్లాగా నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే "చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా"గా మార్చడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, పిల్లలను దేవుడితో సమానంగా భావించి కేవలం ఉద్యోగ బాధ్యతగానే కాకుండా సామాజిక దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు..ప్రతి 3 నెలలకు ఒకసారి సమీక్షలు నిర్వహించాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అధికారులతో క్షేత్రస్థాయి సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రగతిని పర్యవేక్షిస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పై స్థాయిలో జరిగే సైద్ధాంతిక చర్చలకు, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే వాస్తవ పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంటుందన్నారు..బాల్య వివాహాల నిర్మూలన సమాచారం రాగానే ఉదయం సమయంలో ఒక బాల్య వివాహాన్ని ఆపినప్పటికీ, కొన్నిసార్లు కుటుంబ సభ్యులు అధికారులను తప్పుదోవ పట్టించి, రాత్రి (10:30 లేదా 11:00 గంటల సమయంలో) జిల్లా దాటి వెళ్లి రహస్యంగా వివాహలు జరిపిస్తున్నట్లు తెలిపారు.ఇటువంటి ఉల్లంఘనలపై శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, అవసరమైతే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని ప్రజలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశామని కలెక్టర్ వివరించారు.బాలికకు వివాహం జరగాలంటే కచ్చితంగా 18 ఏళ్లు నిండి ఉండాలనే నిబంధనను శాఖ కఠినంగా అమలు చేస్తోందన్నారు..విద్యా సాధికారతతో బాలికలు కనీసం డిగ్రీ అర్హత సాధించేలా, చిన్న వయస్సు నుండే వారికి తగిన అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

# విద్యార్థుల నమోదు పెంపు.. డ్రాప్‌అవుట్‌ల తగ్గింపే లక్ష్యం

## వలస కుటుంబాల విద్యార్థుల కోసం ముందస్తుగా సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

## విద్యాభివృద్ధే జిల్లా అభివృద్ధికి బలమైన పునాది : జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)**
కర్నూలు జిల్లాలో విద్యార్థుల నమోదు, హాజరు, ఉత్తీర్ణత శాతాలను పెంచడంతో పాటు డ్రాప్‌అవుట్‌లను గణనీయంగా తగ్గించేందుకు విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పాఠశాల విద్యాశాఖ హై లెవల్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆమె అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు అధికంగా ఉందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా విద్యార్థులు ఉన్న 60 ప్రభుత్వ పాఠశాలల్లో 20 పాఠశాలలు కర్నూలు జిల్లాలోనే ఉండటం జిల్లాకు ప్రత్యేక గుర్తింపని పేర్కొన్నారు.పశ్చిమ ప్రాంతంలో వలసలు అధికంగా ఉండటంతో విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత శాతం ప్రభావితమవుతోందని పేర్కొన్న కలెక్టర్, వలస కుటుంబాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యా సంవత్సరం ప్రారంభంలోనే సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లను నిరంతరం తనిఖీ చేసి లోటుపాట్లను వెంటనే సరిదిద్దాలని సూచించారు.

జిల్లాలో బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో డ్రాప్‌అవుట్‌లను సుమారు నాలుగు వేల వరకు తగ్గించడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని ఐదు శాతం మేర పెంచినట్లు తెలిపారు.

పలు పాఠశాలల్లో భవనాలు, స్లాబులు, గోడలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని పేర్కొంటూ విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మోడల్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.140 కోట్ల పరిపాలనా అనుమతి లభించిందని, బడ్జెట్ విడుదల అనంతరం పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అదనపు తరగతి గదులు, గ్రీన్ బోర్డులు, నాణ్యమైన ఫర్నిచర్, మరుగుదొడ్లు, వంటశాలలు, ప్రహరీ గోడలు, మండల రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పేదరికం, వలసలు, బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణలు వంటి సామాజిక సమస్యలు విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, బాలికల విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. టీనేజ్ గర్భధారణలు, బాల్యవివాహాలను అరికట్టడం ద్వారా బాలికల హాజరు, ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచవచ్చని చెప్పారు.పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు మండల విద్యాధికారులు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే విద్యా ప్రమాణాల్లో గణనీయమైన మార్పు సాధ్యమవుతుందని, పెండింగ్‌లో ఉన్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# 40 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు

## రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీ సేవలు ప్రశంసనీయం

## : సమాచార శాఖ ఉప సంచాలకులు కె. జయమ్మ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 30)**ప్రభుత్వ సేవలో నాలుగు దశాబ్దాల పాటు నిబద్ధత, క్రమశిక్షణ, నిజాయితీతో విశిష్ట సేవలు అందించిన రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ నబీ సేవలు ప్రశంసనీయమని సమాచార శాఖ ఉప సంచాలకులు కె. జయమ్మ అన్నారు.కర్నూలులోని సమాచార శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో పదవీ విరమణ పొందిన అబ్దుల్ నబీకి ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు కె. జయమ్మతో పాటు శాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఉద్యోగ జీవితమంతా అంకితభావంతో విధులు నిర్వర్తించిన అబ్దుల్ నబీ బాధ్యతాయుతంగా, సమయపాలనతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని జయమ్మ కొనియాడారు. ఆయన మృదుస్వభావం, వినయం, సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలగడం వల్ల అందరి అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన సిబ్బందికి మార్గనిర్దేశనం చేస్తూ ఆదర్శ ఉద్యోగిగా నిలిచారని చెప్పారు.పదవీ విరమణ ఉద్యోగ జీవితంలో సహజమైన ఘట్టమే అయినప్పటికీ, సేవల ద్వారా సంపాదించిన గౌరవం, మంచి పేరు శాశ్వతంగా నిలిచిపోతాయని ఆమె అన్నారు. పదవీ విరమణ అనంతరం అబ్దుల్ నబీ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం శాఖ అధికారులు, సిబ్బంది అబ్దుల్ నబీని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి భావి జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సందీప్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఫర్జానా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతుల సమక్షంలో కమిటీ ఏర్పాటు చేయాలి

## బండి ఆత్మకూరు ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతుల విజ్ఞప్తి



**బండి ఆత్మకూరు, జూన్ 30, ( రిపబ్లిక్ న్యూస్ ) :** బండి ఆత్మకూరు ఆయకట్టు రైతుల సమక్షంలోనే ఎత్తిపోతల పథకానికి కమిటీలు ఏర్పాటు చేయాలని ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బండి ఆత్మకూరు ఎత్తిపోతల పథకం వద్ద ఆయకట్టు రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ ఇటీవల రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అనధికారకంగా ఎత్తిపోతల పథకం నూతన కమిటీ ఏర్పాటు చేశారని అధికారులపై మండిపడ్డారు. ఎత్తిపోతల పథకానికి సంబంధం లేని వ్యక్తులు, ఆయకట్టుకు సంబంధంలేని వ్యక్తులను కమిటీ సభ్యులుగా నియమించారని వారు మండిపడ్డారు. బండి ఆత్మకూరు ఎత్తిపోతల పథకం పరిధిలో 500 వందల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. దాదాపు 95 మంది చిన్న,సన్న కారు రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని వారు తెలిపారు. అధికారులు చేసిన తప్పులకు ఆయకట్టు రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశాన్ని ఎత్తిపోతల పథకం టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడుకు రైతులు వివరించారు. ఇప్పటికే పంటలు సాగు చేశామని అధికారులు సమస్యకు పరిష్కారం చూపించకపోతే ఆత్మహత్యలే శరణ్యమని స్పష్టం చేశారు. ఆయకట్టు రైతులందరికీ సమాచారం చేరవేసి వారి సమక్షంలోనే కమిటీ ఏర్పాటు ప్రక్రియను చేయాలని సూచించారు. అనంతరం రైతులు సూచించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి వారి ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని టెక్నికల్ అసిస్టెంట్ రైతులకు తెలిపారు. ఎత్తిపోతల పథకం ఏ ఈ నారాయణరెడ్డిని వివరణ కోరగా ఆయకట్టు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మనోహర్ రెడ్డి, వేల్పుల రాముడు, ముంతల వెంకటరాముడు ,ముంతల ఆంజనేయులు ,సీమ కృష్ణారెడ్డి, మారాసు పక్కిరయ్య, సీమ రామిరెడ్డి, మారాసు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమీక్ష సమావేశం




**నంద్యాల బ్యూరో, జూన్ 30 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ నాయక్ తో పాటు డీపీవోలు , డీవైసీఈవోల, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, డీటీఎస్, ఎంసీఎస్ఈ తదితర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పురోగతిపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యంగా మెరుగైన పనితీరు కనబరిచిన ఏఎఫ్ఆర్వోలు (AFRO) పనితీరు, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పెండింగ్ అంశాలు, డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫారాల సేకరణ, కార్యక్రమ ప్రగతి, డిజిటలైజేషన్ పనులను వేగవంతం చేసి, ఎన్నికల జాబితాల తయారీ ప్రక్రియను నిర్దేశిత గడువులోపు సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఈడీటీలు, ఈఆర్వోలు, డీపీవోలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com